

ఒంటిమిట్ట లో శ్రీ సీతారామ కళ్యాణానికి సిద్ధమైన వేదిక


వైఎస్ఆర్

కడప - అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 ఏప్రిల్ 2026


# చరిత్రలో నిలిచిపోయేలా సీతారాముల కళ్యాణం

## సీఎం చలువతోనే ఒంటిమిట్టకు ఈ మహాభాగ్యం

## టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



రాజంపేట, మార్చి31 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా నేడు ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం జరుగుతుందంటే అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కారణమని, తెలుగు దేశం ప్రభుత్వం రామాలయాన్ని 2015లో టిటిడిలో విలీనం చేయడం ద్వారా ఐదు సంవత్సరం లోకకళ్యాణం కోసం సీతా రాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకోగలుగుతున్నామని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు.


మిగతా 2 పేజీలో





## రాజంపేట తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదానం



**మదనపల్లెక్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త :** రాజంపేట తెలుగు యువత అధ్యక్షులు స్పోర్ట్స్ మల్లి జన్మది నాన్ని పురస్కరించుకుని టిడిపి యువ నాయకుడు నిరంజన్ ఆధ్వ ర్యంలో మంగళవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక బాధ్య తగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.మదనపల్లెలోని ప్రభుత్వ రక్తనిధి కేంద్రంతో పాటు పీలేరు, కలికిరిలోనూ ఈ శిబిరాలను నిర్వహించారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పలువురు రక్తదానం చేశారు. కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి లో 6 మంది, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది రక్తదానం చేసినట్లు నిరంజన్ తెలిపారు. స్పోర్ట్స్ మల్లి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి జీవం పోసిన వారవుతారని, యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు శివ, నగేష్, నరేష్, చరణ్, రెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి కాన్వాయ్‌లో ప్రమాదం



**మదనపల్లెక్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త.** మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్‌లో మంగళవారం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. కాన్వాయ్‌లోని వాహనాలు ఒక దానికొకటి ఢీకొనడంతో మూడు కార్లు పాక్షి కంగా దెబ్బతిన్నాయి. తిరుపతిబెంగళూరు జాతీయ రహదారిపై మదనపల్లి పట్టణంలోని ఎస్టేట్ కరెంటు ఆఫీస్ సమీ పంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన కాన్వా య్‌తో వెళ్తుండగా, ఒక్కసారిగా వాహనాలు బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మూడు కార్లు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వైసీపీ మదనపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు, మదనపల్లి రూరల్ మండల పార్టీ పరిశీలకులు హర్షవర్ధన్ రెడ్డి ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ వాహనం తీవ్రంగా దెబ్బతింది. ఆయనతో పాటు కాన్వాయ్‌లో ఉన్న మిగిలిన వారు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, ఎవరికీ గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన పర్యటనను కొనసాగించారు.

## 2,3వ తేదీలలో ఏటిగడ్డ గంగమ్మ తిరుణాల



**గాలివీడు. మార్చి 31 ప్రభాతవార్త.** మండలంలోని గాలివీడు పం చాయతీ బలిజపల్లికి సమీపంలో కుసావతి నది ఒడ్డున వెలసిన ఏటిగడ్డ గంగమ్మ తిరుణాల ఈ నెల రెండవ తేదీ నుంచి జరగ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుణాలలో భాగంగా గత రెండు రోజులు గా గంగమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాలను గాలివీడు పుర వీధులలో ఊరేగిం చారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రతి ఒక్కరు కాయ కర్పూరం సమ ర్పించి పూజలను నిర్వహించారు. గురువారం రాత్రికి అమ్మవారుకి నిండు తిరుణాల జరుగుతుంది అదేరోజు రాత్రికి భక్తులు చాందిని బండ్లను ఏర్పాటు చేస్తారు. శుక్రవారం ఉదయం గ్రామ ప్రజలందరూ అమ్మవారికి ప్రత్యేక బోనాలను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. ఆరోజు సాయంత్రంతో తిరుణాల ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి




**బ్రహ్మంగారిమఠం మార్చి 31, ప్రభాతవార్త.** ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలో బస్ షెల్టర్ లేక భక్తులు, గ్రామస్తులు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారి ఇబ్బందులను గమనించి వెంటనే మఠం 5,రోడ్ల సెంటర్‌లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మఠం 5,రోడ్ల సెంటర్‌లో గొడుగులు, ధాన్యం పట్ట, నీడగా పెట్టుకుని వినూత్న ధర్నా నిర్వహించారు. షెల్టర్ లేని కారణంగా భక్తులు, యాత్రికులు టి అంగల్ల దగ్గర పండ్ల బండ్ల దగ్గర పందులు, ఆవులు, కుక్కలు, తాగుబోతులతో ఎండకు వానకు ఇబ్బందులు పడుతూ బక్తితో వచ్చిన వారు ఉసూరుమంటూ తిరుగు ప్రయాణం అవుతున్నారని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు. వెంటనే ఎమ్మెల్యే గారు, సంబంధిత అధికారులు జోక్యం చేసు కొని తాత్కాలిక బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భిక్షాటన ద్వారా నైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవిందస్వామి, రెబ్బా నరసింహులు, రాహుల్, భాస్కర్, ఆంజనేయులు అరవింద్, దేవా గుర్రయ్య, రమణ,కేశవ, శ్రీనివాసులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మత్తులకు రూ.9కోట్లతో ప్రతిపాదనలు

### మైనర్ ఇరిగేషన్ ఈఈ సురేష్‌బాబు



**మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :** మూడు నియోజకవర్గాల్లో చెరువుల మరమ్మత్తులకు రూ. 9కోట్లతో ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపినట్లు మైనర్ ఇరిగేషన్ ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తన డివిజన్ పరిధి లోని తంబళ్ళపల్లె, పీలేరు, మదనపల్లె నియోజ కవర్గాల్లోని చెరువు కట్టలు, మొరవలు పూడిక తీతకు ఒకొక్క నియోజకవర్గానికి రూ.3కోట్లతో ప్రతిపాదనలు పంపా మన్నారు. త్వరలోనే నిధులు మంజూరు కావడం జరుగుతందన్నారు. జల ధార కింద 90చెరువుల వరకు నీరు నింపినట్లు తెలిపారు. భూగర్బజలాలు పెంపొందిందేకు ప్రభుత్వం జలధార పథకం ప్రవేశపెట్టిందన్నారు. గతంలో నీరు-చెట్టు కింద చేసిన పనులకు గుత్తేదారులకు సుమారుగా బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. చెరువుల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.

## జలధారను సిఎడిఎ బృందం పరిశీలన



**కురబలకోట మార్చి 31. ప్రభాతవార్త.** జల దారతో నిండిన చెరువు లను కురబలకోట మండలంలో మంగళవారం సిఎడిఎ కమిష నర్. ప్రశాంత్ బృందం పరిశీలిం చింది. ఈ చెరువు ఈ చెరువుకు చెందిన నాలుగు సప్లై ఛానల్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నాలుగు లక్షల 53000 ఖర్చు చేసి పునరుద్ధరించారు. దీంతో హంద్రీ నీవా, వర్షపు నీటితో వర్షపు నీటితో చెరువు నిండింది. ప్రశాంతి బృందం రైతు లతో మాట్లాడారు. చెరువు కింద సుమారు 200 ఎకరాలు వరి సాగు తో పాటు ఉద్యానవన పంటలు పెంపకం ., పశుపోషణ పెంపకం చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతి బృందం తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. అంతేకాకుండా మండలంలో కుర బాలకోట ,అంగళ్లు, గ్రామాల్లోని హంద్రీ,నీవా కాలువ నీటితో సమీప చెరువులు నిండడంతో సత్ఫలితాలు వచ్చాయి. గత ఏడాది ఈ కాలువ నీరు మండలంలోని రంగమ్మ చెరువు, తాటి చెరువు, రంగప్ప చెరువు, గోపాల చెరువులకు వదిలారు. ఈ చెరువుల ఆయు కట్టు రెట్టింపు విస్తీర్ణం సాగయింది. బోరు బావుల్లో సైతం భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. చెరువుల కింద వరి సాగు తోపాటు ఉద్యానవన పంటలు రైతులు సాగు చేశా రు. వారి వెంట ఎంపీడీవో గంగయ్య, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# సమిష్టి కృషితోనే జిల్లాలో జలధార ప్రాజెక్టు విజయవంతం

### కరువు ప్రాంతంలో జలధార జలసంరక్షణపై ప్రశంసనీయం
### కలెక్టర్ నిశాంత్‌కుమార్, కడ స్పెషల్ కమిషనర్ ప్రశాంతి

**మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :** కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో స్పష్టమైన ప్రణాళిక, శాఖల సమన్వయ, ప్రజల భాగస్వామ్యంతో జలధార ప్రాజెక్టు విజయవంతంగా అమలు అవుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. కరువు ప్రాంతంలో జలధార జలసంరక్షణ చర్యలు ప్రశంసనీయమని కడ స్పెషల్ కమిషనర్ ప్రశాంతి తెలిపారు. మంగళవారం మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలను అద్యయనం చేయడానికి వచ్చిన కడ అధికారులు, జేఎన్‌టియు ప్రొపెసర్ బృందం కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడతూ జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నీటిసంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్‌ను నీటి సంరక్షణ పనులకు వినియోగించడం వల్ల భూగర్బజలాలు పెరిగి పచ్చదనం, పశుగ్రాసం లభిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. జలధార ప్రాజెక్టు విజయాన్ని జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించగా ముఖ్యమంత్రి, సిఎస్‌లచే ప్రశంసలు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. కడ స్పెషల్ కమీషనర్ ప్రశాంతి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలు తీరు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. విజయనగరం, బాపట్ల జేఎన్‌టియు ప్రొపెసర్లు, కడ అధికారులతో కలసి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రైల్వేకోడూరు, చిట్వేల్, పుల్లంపేట, రాజంపేట, మదనపల్లె ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసిన విషయాలను ప్రభుత్వానికి నివేదికగా సమర్పిస్తామని తెలిపారు. డ్వామా పీడి వెంకటరత్నం ఆధ్వర్యంలో జలధార ప్రాజెక్టు కింద చేపట్టిన నీటిసంరక్షణ చర్యలపై ఛాయా చిత్రాల ప్రదర్శనలను కలెక్టర్, స్పెషల్ కమిషనర్ బృందం పరిశీలించారు. అనంతరం బృందం సభ్యులు నీటిసంరక్షణపై పలు విషయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ ఎస్ఈ విఠల్‌ప్రసాద్, పీడి వెంకటరత్నం, పశుసంవర్ధకశాఖ జేడి గుణశేఖర్‌పిల్లైతో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే



**నిమ్మనపల్లి మార్చి 31 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో వి ద్యార్థులకు అందుతున్న సౌక ర్యాలు, భోజన నాణ్యత వివ రాలను తెలుసుకునేందుకు మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యమును ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్థానిక తెలుగు దేశం పార్టీ నేతలతో కలిసి పరీక్షించారు.. తాను విద్యార్థులతో కలిసి భోజ నం చేశారు, అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచికరంగా ఉండాలని సూచించారు... విద్యార్థులకు అవసరమైన 16 రోజులు కంపల్సరీ పోవాలి తరగతి గదులు స్టేజ్ నిర్మాణం, నీటి వసతి కోసం బోర్ వెల్ ను తక్షణం డ్రిల్లింగ్ చేయిం చాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పద్మావ తమ్మ, నారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ముని వెంకటమ్మ, సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న, ఎక్స్ ఎంపీపీ రెడ్డప్పరెడ్డి, ఎక్స్ జడ్పిటిసి వసంత మునిరత్నం, సుజాత, శ్రీపతి, మాజీ ఎంపీపీ మల్లికార్జున, బీసీ సెల్ సుధాకర్, ముస్తూర్ సర్పంచ్ రమణ, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

### తహసిల్దార్ ఎం. శివకుమార్



**పీలేరు, మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తహశీల్దార్ ఎం. శివకుమార్ అన్నారు. మంగళ వారం మండలంలోని దొడ్డిపల్లె పం చాయతీ బందమీదహరిజన వాడలో పౌరహక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసి ల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి మరుగునీటి కాలువ ఏర్పాటు చేయాలని. స్మశాన స్థలం కేటాయించాలని, విద్యుత్ స్తంబాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. శివశంకర్, డీవైఈవో లోకేశ్వరరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో యు గందర్, హౌసింగ్ డీఈ రమణ, ఏఎస్ఐ రామకృష్ణ డాక్టర్ రాధామాదవి, ఏపీవో ఆరోన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కిషోర్ నాయుడు, మండల స్థాయి అధి కారులు దళిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా
# సీతారాముల కళ్యాణం

మొదటి పేజీ తరువాయి

బుధవారం ఒంటిమిట్టలో జరిగే సీతారాముల కళ్యాణానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సీతారాముల కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరా రు. ముఖ్యమంత్రి ప్రత్యేక ఆదేశాలతోనే గత సీతారాముల కళ్యాణంలో భక్తు లకు ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో ఉచిత అన్న ప్రసాదం వితరణ ,ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుని విగ్రహ ప్రతిష్ట, భక్తుల కోసం నూరు గదులతో ఒక భారీ వసతి సముదాయాన్ని టిటిడి ఏర్పాటు చేస్తుందన్నారు. కళ్యాణా నికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జిల్లా అధికార యం త్రాంగం, టిటిడి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుందని, ప్రశాంతంగా వచ్చి సీతా రాములలో దర్శనం చేసుకుని కళ్యాణాన్ని కల్లారా చూసి తరించాలని కోరా రు. ఇలా వైకుంఠం లాగా ఒంటిమిట్టను ప్రభుత్వం నేటి కల్యాణానికి సిద్ధం చేసిందని,ఈ కళ్యాణం చూడడం ద్వారా సకల పాపాలు తొలగి సీతారాముల కరుణాకటాక్షాలు లభిస్తాయని జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.

## శేషు వాహనం పైన భక్తులకు దర్శనం



**బద్వేల్ అర్బన్ మార్చి 31 ప్రభాత వార్త** బద్వేల్ పట్టణ పరిధి చెన్నంపల్లి గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి దేవాలయం బ్రహ్మాస్తవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రమేష్ శర్మ వేద పండి తులు ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభ వంగా నిర్వహించారు, ప్రత్యేక ఉభయ దాతలుగా కీర్తిశేషులు నరసింహారెడ్డి సతీమణి వెంకటసుబ్బమ్మ, వాకమల్ల వెంకటసుబ్బారెడ్డి సతీమణి ప్రభా వతమ్మ, గాజుల పల్లె సుధాకర్ రెడ్డి సతీమణి శ్రావణి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సాయి చైతన్య ఆలయ సిబ్బంది కొండ య్య సాంబయ్య రాజు పలువురు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జారవిడుచుకున్న నగదు అందజేత

**వాల్మీకిపురం, మార్చి 31 ప్రభాతవార్త :** నిమ్మనపల్లె మండలం కొమ్మగాళ్లపల్లెకు చెందిన మహిళారైతు రమణమ్మ స్థానిక ఫట్టాభిరామాలయం వీధిలో కొబ్బరికాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంది. మంగళవారం రాముడి దర్శనం కోసం వెళ్లి దాదాపు వ్యాపారం చేసి దాచుకున్న రూ.20,000 నగదును ఆలయ ప్రాంగణంలో జారవిడుచు కుంది. దర్శనం అనంతరం డబ్బులు పోగొట్టుకున్న విషయాన్ని తెలుసుకున్న బాధిత మహిళ తీవ్ర మనస్థాపానికి గురైంది. దాదాపు రెండు గంటల తరు వాత ఆ నగదు శ్రీరామమాలధారణ చేసిన స్వాములకు చిక్కడంతో వారు నేరుగా ఆలయాధికారుల వద్దకు వెళ్లి మైక్లో అనౌన్స్ చేయడంతో విషయం తెలుసుకున్న బాధితురాలు అక్కడికి వెళ్లి జార విడుచుకున్న నగదును స్వా ముల నుంచి అందుకుంది నిజాయితీ చూపిన శ్రీరామమాలధారణ స్వాము లను పలువురు అభినందించారు.

## బాగా చదువు చెప్పారని టేబుల్ విరాళం



**చౌడేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త** పోటీ పరీక్షల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి పాఠశాలకు టేబుల్‌ను విరాళంగా అందించాడు. మండలంలోని పెద్దకొండామర్రి పం చాయతీ కోటూరు ప్రాథమిక పాఠ శాలలో గురుకార్తీక్ 5వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో బాలుడు నవో దయ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సంపాధించాడు. దీంతో విద్యార్థి తండ్రి సురేష్ పాఠశాలకు తన కుమారుడి జ్ఞాపకంగా అందరికీ పనికి వచ్చే టేబుల్‌ను బహూకరించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులుం టారనీ, నాణ్యమైన విద్యనందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముందుంటా యని ఈ సందర్భంగా ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మలన్నారు. ప్రధా నోపాధ్యాయుడు బల్లాపురం మురళి, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, తేజస్వి, షాషీన్, రమణమ్మ, బాబురమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం తగదు

### ఆసుపత్రి అభివృద్ధి పనుల వేగవంతంలో కాంట్రాక్టరు తీరుపై ఎమ్మెల్యే వరద ఆగ్రహం



**ప్రొద్దుటూరు రూరల్, మార్చి 31 ప్రభాతవార్త** ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అం దించడంలో నిర్లక్ష్యం తగదని ఆసుపత్రి అభివృద్ధి పనుల వేగవంతం చేయడంలో కాం ట్రాక్టర్ చేస్తున్న జాపకంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆగ్రహం వ్య క్తం చేశారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలోని కంటి వైద్య విభాగంలో జరుగుతున్న ఆధునీకరణ పనులు మధ్య లోనే నిలిచి పోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పనులు సాగుతున్న తీరు చూస్తే మరో మూడునెలలు సమయం పడుతుందని ఇప్పటికే కంటి వైద్య విభాగంలో శస్త్రచికిత్సలు నిలిచిపోయి పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నారని ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని సహిం చనని మండిపడ్డారు. ఏపీఎం ఎస్ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీరు లక్ష్మి పతిరెడ్డికి ఫోన్ చేసి అభివృద్ధి పనుల వేగవంతంలో కాంట్రాక్టు తీరు సరిగా లేదని తక్షణమే కాంట్రాక్టును రద్దుకు వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. అనంతరం పనుల తీరును గమనించి వారం రోజుల కిందట వచ్చి పరిశీంచినప్పుడు పనులను వేగవంతం చేసి ఏప్రిల్ 1 లేదా 2వ తేదీనాటికి పూర్తిచేస్తామని చెప్పారని పరిస్థితి చూస్తే భిన్నంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఏపీఎంఎస్ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీరు లక్ష్మిపతిరెడ్డికి పోన్ చేసి ఇక్కడి పరిస్థితిని వివిస్తూ కాంట్రాక్టరు పనితీరు సరిగా లేదని పలుమార్లు చెప్పినా మార్పురాలేదని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తాను ఫిర్యా దును పంపుతున్నారని కాంట్రాక్టును రద్దు చేస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఇక్కడి సమస్యను పరిస్కరించి ప్రజలకు సేవలను పునరుద్ధరణ చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆనందబాబు, డాక్టర్ రూపానంద్, డాక్టర్ గోపాల్, వర్క్ఇన్స్పెక్టర్. ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత పవిత్రమైనది

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు మార్చి 31 ప్రభాతవార్త:** సనాతన ధర్మంలో సీతారాముల కళ్యాణం అత్యంత పవిత్రమైన, కమనీయమైన ఆధ్యాత్మిక వేడుక అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దలవాయి సురేష్ కుమార్ రెడ్డి కంచి సూరి పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా పీలేరు మండలం కాకులారం పల్లి గ్రామం ఇందిరమ్మ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, నల్లారి అబి మానులు ఆయనకు అఖండ స్వాగతం పలికారు. ఆయన రాకతో భక్తాదులు భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం వీక్షించడానికి పెద్ద ఎత్తున తరలివ చ్చారు. అనంతరం సాంప్రదాయ పరంగా శ్రీ కోదండరామ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సం స్కృతిలో శ్రీరాముడు ఒక దైవం మాత్రమే కాదు ఒక పరిపూర్ణ జీవన విధాన మని తండ్రి మాటకు కట్టబడి సోదర ప్రేమతో నిదర్శనంగా, ఏకపత్నివ్ర తుడిగా ప్రజా రంజకమైన పరిపాలన అందించిన రాజుగా రామరాజ్యం పాల నకు శ్రీకారం చుట్టారని అన్నారు. ధర్మం తప్పని దార్శనికుడు, మాట తప్పని మహనీయుడు, అబద్ధమాడని ఆదర్శమూర్తి శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని, అందరి కుటుంబాల్లో అడ్డంకులు తొలగి శాంతి, సంతోషం, శ్రేయస్సు ప్రజలు, భక్తాదులు వారి జీవితాల్లో సుఖశాంతులతో సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర కళామండలి వారిచే లవకుశ నాటకం, శ్రీ చెన్నమల్లు గారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమంతో పాటు సాంప్రదాయ నృత్యాలతో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.

## రోడ్డు భద్రతకు ఆధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి మార్చి 31 ప్రభాతవార్త** రోడ్డు భద్రతకు ఆధునిక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రత కోసం మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో ఆధునిక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసి,డ్రైవర్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించే వ్యవస్థ ప్రారంభానికి శ్రీకారం చుట్టిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి డ్యాష్ క్యామ్‌ల ద్వారా డ్రైవర్ ముఖం, వాహనం ముందుభాగం రికార్డింగ్, మొబైల్ వినియోగం, ధూమపానం వంటి చర్యలపై వెంటనే అలర్ట్ వచ్చేటట్లు, అలర్ట్ వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి డ్రైవర్లకు హెచ్చ రికలు అందుతాయని అన్నారు. వాహనాల వేగాన్ని నిరంతరం పర్యవేక్షి స్తున్న సిస్టమ్, రికార్డ్ అయిన డేటా 8 రోజుల పాటు భద్రపరిచే వెలుసు బాటు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బస్సు యజమానుల సమా వేశంలో సిస్టమ్ అమలుకు అంగీకారం తెలిపినట్లు, ప్రస్తుతం ఐఆర్ఎ ట్రావెల్స్‌కు చెందిన 24 బస్సుల్లో అమలు అమలు చేసినట్లు ఆయన వివరించారు. అలాగే15-30 రోజుల్లో అన్ని బస్సులకు విస్తరింపచేస్తామని ఆయన తెలియజేశారు.త్వరలో పెద్ద మాని టర్లతో పూర్తిస్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాలు జరగ కుండా నివారించడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు. ఇది ఎంతో ముందుచూపుతో కీలకమైన ముందడుగని ఆయన పేర్కొన్నారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధన కోసం రాజీలేని పోరాటం

### సాగు, తాగునీటిలో రాయలసీమకు అన్యాయం చేస్తే సహించం
### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైకాపాఎమ్మెల్యేలు



**మదనపల్లె, మార్చి 31 ప్రభాతవార్త :** రాయలసీమకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తామని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో రాయల సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, సాకే శైలజానాథ్‌లతో పాటు ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి, ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచం ద్రారెడ్డి, దేశాయ్ తిప్పారెడ్డిలు రౌండ్‌టేబుల్ సమావేశం నియోజకవర్గ ఇన్ చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మం త్రులు పెద్దిరెడ్డి, శైలజానాథ్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాయలసీ మకు తాగు, సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. స్వప్రయోజనాల తప్పా రైతాంగానికి మేలు చేసే ప్రజాసమస్యలపై మాట్లాడలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని ఏద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల కోసం క్రిష్ణాపరివాహక ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్ఆర్ సిపి తీవ్ర పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుటినట్లు కూడా లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు కుమ్మకై రాలయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపివేయడం దారుణ మన్నారు. రాయలసీమ లిఫ్ట్ వల్ల వచ్చే 22టిఎంసిలతో ఏం లాభమని ఇరిగేషన్ మంత్రి మాట్లాడడం దారుణమన్నారు. హంద్రీ-నీవా నుంచి గాలేరి-నగిరికి ఉన్న లింకు కెనాల్ కూడా పూర్తి చేయడం లేదని విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాయలసీమ వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని కలిసివచ్చే పార్టీలతో పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, ఇక్బాల్‌అహ్మద్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మనూజా, మాజీ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, షమీంఅస్లాం, హర్షవర్ధన్‌రెడ్డి, తట్టి శ్రీనివాసులురెడ్డి, దండాల రవిచంద్రారెడ్డి, వివిఎస్.రెడ్డి, బాలగంగారెడ్డి, అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**లక్కిరెడ్డిపల్లి : మార్చి 31 ప్రభాతవార్త** అంగన్‌వాడీలను ప్ర భుత్వోద్యోగులుగా గుర్తిం చాలని లక్కిరెడ్డిపల్లి ఐసి డిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురా లు సుకుమారి పేర్కొన్నా రు. ఫ్రీ స్కూల్ పిల్లలకి మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని అర్హులైన హెల్పర్లకు టీచర్ పోస్టు లు ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు సకాలంలో సరుకులు సెం టర్లకు చేర్చాలి గ్యాస్ బుక్స్ యాప్స్ అయినా వాటిని వెంటనే వర్కింగ్ లోకి తేవాలన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలు పుమేరకు మంగళవారం స్థానిక ఐసిడిఎస్ సిడిపివోకు వినతి పత్రం అందచే శారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఓబులమ్మ , ప్రభావతి, సెక్టర్ లీడర్స్ శ్రావణి రూపిని శిరీష అనిషా శోభారాణి శ్రీలక్ష్మి అంగన్వాడి హెల్పర్లు స్వప్న ప్రశాంతి,గంగులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వివాహిత మృతి



**పీలేరు మార్చి 31 ప్రభాతవార్త:** పీలేరు పట్టణం, చిత్తూరు రోడ్డులోని రైల్వే గేటు సమీపంలో ఓ విషాద సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం నరసాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతురాలు స్థానిక, చెన్నారెడ్డి కాలనీకి చెందిన జి. రామచంద్ర భార్య గుండ్లూరు మనోహరమ్మ (65)గా గుర్తించారు. ఈ సమాచారాన్ని అక్కడి స్థానికులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న మృతురాలి పెద్ద కుమారుడు టైలర్ వేణు మాట్లాడుతూ తన తల్లి గత ఆరు నెలలుగా రొమ్ము క్యాన్సర్ తో పాటు మానసిక అనారోగ్య సమస్యతో బాధ పడుతోందని, తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చికిత్స కూడా అందిస్తున్నామని చెప్పారు. మానసిక అనారోగ్య సమస్య కారణంగా తన తల్లి అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి తిరిగి తానే ఇంటికి చేరుకునేదని, తనకున్న అనారోగ్య సమస్యల కారణంగా తరచూ డిప్రెషన్ కు లోనయ్యేదని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం వేకువ జామున ఇంటి నుంచి బయటకు వెళ్ళిందని, తిరిగి వచ్చేస్తుందని భావించిన తమకు ఈలోపు దుర్ఘటన జరిగిందన్న వార్త చెవినపడిందని అన్నారు. పట్టణ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. రైల్వే పోలీసులకు ఈ మేరకు సమాచారం అందించారు.

మండల అభివృద్ధికి సహకరించిన

## ప్రతి ఒక్క అధికారికి అభినందనలు

పెద్దమండెం మార్చి 31 ప్రభాతవార్త



మండలం అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి అధికారులకు పేరు పేరున ధన్యవాదాలు అంటూ ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్ అన్నారు. మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె ప్రభుత్వం ఏదైనా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అన్ని విధాలుగా సహకరించారని కొనియాడారు. మండలంలో వివిధ శాఖల్లో జరుగుతున్న పనులు పై అధికారులు సభా దృష్టిలో తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచుల పదవీకాలం ముగుస్తుందని వీరందరూ నాకు పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు అందించిన ప్రజా ప్రతి ప్రతినిధులదరూ తిరిగి పదవులను దక్కించుకోవాలని ప్రజా సేవలో ప్రజలకు అండగా నిలవాలన్నారు. అనంతరం సర్పంచులందరికీ ఎంపీపీ జడ్పిటిసి వీరమ్మ పులహారాలు వేసి సాల్వాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ మా పదవీకాలం ముగిసిన మేము ప్రజాసేవలోనే కొనసాగుతామని ప్రజలకు ఏ సమస్య వచ్చినా మా దగ్గరికి వచ్చి పరిష్కరించుకోవాలని అందుకు మేం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి ఆర్డబ్ల్యుసిఐ అశోక్ వీఆర్ఏఈ హౌసింగ్ ఏఈ అక్రమ్ ఏపీవో సురేంద్రనాథ్ డాక్టర్ హరి వర్మ డాక్టర్ ఉస్మాన్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎంపీటీసీలు జయరాం సర్పంచులు భాష భయ్యా రెడ్డి గంగులమ్మ మండల స్థాయి అధికారులు కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ మహా అభియాన్ సమావేశం

మైదుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:




పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం మైదుకూరు నంద్యాల రోడ్డులో ని కశెట్టి నరేశ్ రాయల్ పంక్షన్ హాల్ నందు పట్టణ అధ్యక్షుడు వడ్ల దేవేంద్ర అధ్యకృతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాచనూరు సుబ్బారాయుడు (జిల్లా ఉపాధ్యక్షులు)కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కె.వి. లక్ష్మీ నారాయణ రెడ్డి (మాజీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) బీజేపీ చరిత్ర గురించి వివరించారు.తిప్పలూరి రామసుబ్బారెడ్డి పోలింగ్ బూత్ నిర్వహణ గురించి వివరించారు. పంచ పరివర్తన గురించి ఆర్ ఎస్ ఎస్ పెద్దయ్య తెలియజేశారు. కుటుంబ ప్రభోదం మానవతా విలువలు గురించి చేపూరి శారదమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, కశెట్టి నరేశ్ రాయల్, ,సీనియర్ నాయకులు రామిశెట్టి రామకృష్ణ, గుర్రం గురప్ప, వెంకటేశ్వర్లు, గోశెట్టి మనోహర్ మరియు మాతృ మూర్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ వద్ద బీటీఏ నిరసన




మదనపల్లెక్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త.

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం బీటీఏ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్, జిల్లా అధ్యక్షులు పల్లం రామచంద్ర, ఉపాధ్యక్షులు గణేష్ భూపతి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ 12వ పీఆర్సీ నియమించి 30!! ఐఆర్ ప్రకటించచి, పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు, నాలుగేళ్లుగా ఆగిపోయిన సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ముఖ్యంగా 2003 డీఎస్సీ వారికి మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ. 34 వేల కోట్ల బకాయిల చెల్లింపునకు స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాలన్నారు. తక్కువ రోల్ పేరుతో పాఠశాలల మూసివేయడం తగదన్నారు. అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ 2025లో జరిగిన అవకతవకలను సరిదిద్ది, మెరిట్ కమ్ రోస్టర్ ప్రకారం పదోన్నతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో బీటీఏ నాయకులు మోహన్ బాబు, సాంబశివ, సాంబశివ, నాగరాజు,పల్లం జనార్దన్, భాను ప్రకాష్, రాంబాబు, చిట్టిబాబు, రమణ, సుధాకర్, జయరామ్ పాల్గొన్నారు.

## వివాహానికి ఎంయన్ఆర్ ట్రస్టు ఆర్థిక సహాయం

చిన్నమండెం మార్చి 31 ప్రభాతవార్త:

మండలంలోని చిన్నమండెం టౌన్‌లో గల ముస్లిం సోదరి షఫియున్ కూతురి వివాహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి .సోదరుడు నియోజకవర్గం టీడీపీ నాయకుడు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిల సూచనల మేరకు మంగళవారం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు తరపు నుండి 20 వేలు ఇవ్వడం జరిగింది. ఆ ఆర్థిక సహాయం టీడీపీ నాయకులు అక్రమ్ ఖాన్. చంద్రశేఖర్ రెడ్డి మరియు టీడీపీ నాయకుల చేతుల మీదుగా పెండ్లి కుమార్తె తల్లికి అందజేయడం జరిగింది.పేద వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి కుటుంబానికి షఫీయాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## బలమైన భారత్ కోసం చేయూతనిద్దాం

బి. కొత్తకోట మార్చి 31 ప్రభాతవార్త :




ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా ఎదగడానికి బిజెపి చేస్తున్న ప్రయాణానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని బిజెపి నాయకులు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, పులి నరేంద్రలు పిలుపునిచ్చారు. సోమవారం బి.కొత్తకోటలో పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం ఉత్సాహపరితంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం, చరిత్ర, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బూత్ స్థాయి బలోపేతంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్ధాంతం మార్గం, సేవే ధ్యేయం, బలమైన భారత్ కోసం బిజెపి ప్రయాణం నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, రామ్మోహన్, శశివర్ధన్, కొండారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మేడా ముకుంద బాబు, శోభ, రంగారెడ్డి, రాము, కార్తీక్, షౌకత్, మునిరాజ్, నాగరాజు, ఆలేటి పల్లి నాగ, సుబ్బన్న, సీతారాం రెడ్డి, మహదేవ రెడ్డి, మనోహర్, శ్రీనివాసులురెడ్డి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి జూనియర్ కళాశాలలు ప్రారంభం

నందలూరు, మార్చి 31 ప్రభాతవార్త :

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం నుండి జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి 12:30 గంటల వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించనున్నామని అన్నారు. అలాగే బుధవారం నుండి ఇంటర్ ఫస్టియర్ లో చేరబోయే విద్యార్థులకు దరఖాస్తులను పంపిణీ చేయనున్నామన్నారు. 6వ తేదీ నుండి అడ్మిషన్లను ప్రారంభిస్తున్నామన్నారు. ఎంపీసీ, బైపీసీ కోర్సులలో ఇంగ్లీష్ మీడియం నందు తమ కళాశాలలో బాలికలకు మాత్రమే అడ్మిషన్లను ఇవ్వనున్నామని చెప్పారు. కనుక పదో తరగతి పరీక్షలు రాసిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రేపటి నుంచి తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అధికారుల ఆదేశం మేరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు.

## సర్పంచులకు ఆత్మీయ ఘన సన్మానం.

మైదుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:



నియోజకవర్గ వైయస్సార్సీపి సర్పంచులకు ఆత్మీయ సన్మానం ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వై.యస్.ఆర్.సిపి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి,జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్,నియోజకవర్గ పరిశీలకులు రాజగోపాల్ రెడ్డి,మాజీ హార్టికల్చర్ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి హాజరు కావడం జరిగింది. మైదుకూరు పట్టణ ఎస్.సి.సి.ఆర్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సర్పంచుల పాత్ర కీలకమైందని ఐదు సంవత్సరాలు పరిపాలన తరువాత నేడు సత్కరించుకోవడం సంతోషం సర్పంచులు ప్రజలకు అందించిన సేవలు అమోఘమన్నారు. ప్రతి గ్రామంలో విప్లవాత్మకమైన సేవలు అందించే విధంగా సచివాలయ ఆర్థిక వ్యవస్థను వైయస్సార్సీపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తీసుకొని వచ్చారన్నారు. వైసిపి నాయకుల్లో చైతన్యం రావాలి తద్వారా ప్రజల్లో చైతన్యము పెంపొందించి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి కృషి చేయాలని వచ్చే ఎన్నికల్లో ఎవరికి అవకాశం వచ్చినా కూడా వైసీపీ జెండా ఎగిరే విధంగా కష్టపడి ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు కేశా లింగన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## బిజెపి మండల కార్యవర్గ పర్యవేక్షణలో సమావేశం

సుండుపల్లె, మార్చి 31,ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఏం సి ఆర్ కళ్యాణ మంటపం నందు పండిట్ దీన్ దయాల్ ప్రసిచ్చిన మహాబియన్ నిర్వహించడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షులు ఎస్ వి రమణగౌడ్ తెలియజేసారు.మండల కార్యవర్గం పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రస్థాయి బిజెపి నాయకులు మరియు జిల్లా స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. రాష్ట్ర బిజెపి ఎస్ సి మోర్చా కార్యదర్శి నిమ్మనపల్లె పురుషోత్తం రాష్ట్రంలో జరిగె నాలుగు కార్యక్రమాలు కాలాంశాన్ని తీసుకున్నారు. సీనియర్ నాయకులు వెంకట్రామ రాజు కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి విపులంగా వివరించడం జరిగింది. అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు అమర్‌నాథ్ షర్మా పార్టీ చరిత్ర ఆవిర్భావాన్ని గురించి వివరించడం జరిగింది. మండల అధ్యక్షుడు రమణగౌడ్ కార్యాచరణ గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టడం సరికాదు

ప్రొద్దుటూరు మార్చి 31 ప్రభాతవార్త



ఎస్సీ హోదా విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ తప్పు పట్టడం సరికాదని ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మల దీన్నే సుధాకర్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ కులానికి చెందిన వారు క్రిస్టియానిటీ లోకి మారితే ఎస్సీ హోదా వర్తించదని ఇచ్చిన తీర్పుని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తప్పుబట్టారని, దాన్ని తాము ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సుప్రీం కోర్టు ను తప్పు పట్టడం అంటే అంబేద్కర్‌ను తప్పు పట్టడమేనన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు. కుల వివక్షత నిర్మూలించాలన్న ఉద్దేశంతోనే డాక్టర్ బీ.మ్రావు అంబేద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని వివాహమాడిన సంగతిని గుర్తు చేశారు. అలాంటి మహానుభావుడు తయారు చేసిన రాజ్యాంగాన్ని తప్పు కొట్టడం సరికాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ది రాజు, కిట్టు, వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

పులివెందుల, మార్చి 31, ప్రభాతవార్త :



నియోజక వర్గ పరిధిలోని లింగాల మండలంలోని రామానుతులపల్లి గ్రామంలో పులివెందుల మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి వివిధ వైద్య సేవలు అందించడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, సెక్రటరీ వి. సుశ్రీధర్ రెడ్డి, సిబ్బంది నాయుడు పాల్గొన్నారు. శిబిరంలో మొత్తం 45 చంటి దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగింది. 20 పశువులకు గర్భ పరీక్షలు నిర్వహించగా, 12 పశువులకు చూడి పరీక్షలు చేశారు. అలాగే 24 పశువులకు సాధారణ చికిత్సలు అందించారు. ఇంకా 554 గొర్రెలు, 143 మేకలకు నట్టల నివారణ మందులు అందించ డంతో పాటు లవణ మిశ్రమ పిడుదుల మందులు పంపిణీ చేశారు. 82 కోళ్లకు ఆంటిబ యోటిక్ పౌడర్ పంపిణీ చేయడం జరిగింది.

## మహిళలకు పెయింటింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు అర్బన్,మార్చి 31, ప్రభాతవార్త




ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ రోడ్‌లో ఉన్న ముత్యాల అనూరాధ స్వగృహంలో మంగళవారం పలువురు మహిళలకు ఉచితంగా పెయింటింగ్‌లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలకే పరిమితం అయిన ఫ్యాబ్రిక్, ఇచ్ వావ్, కలంకారి, టాన్ జోర్ , లిఫ్ట్ ఆఫ్ ఆర్ట్, కె పాట్ ఆర్ట్, గ్లాస్ పెయింట్ వంటి అనేక రకాల పెయింటింగ్ వేయడం లో 35 మంది మహిళా మణులకు నేర్పించామన్నారు. పక్షం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన ఫెవిక్రిన్ స్పెషలిస్ట్ హరిణి చక్కగా శిక్షణను ఇచ్చారన్నారు. ఇందులో పాల్గొన్న మహిళలందరూ చాలా చక్కగా శిక్షణ పొంది తమ ప్రతిభను చాటుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి, సెక్రటరీ ప్రీతి, ముత్యాల అనూరాధ, సరస్వతి, మల్లెల లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

## గోపురము సరిచేసి సంప్రోక్షణ పూజలు నిర్వహించాలి

ప్రొద్దుటూరు, మార్చి 31, ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో గోపుర కలశం మరియు దేవతామూర్తులు సరిచేసి సంప్రోక్షణ పూజలు, కుంభాభిషేకం నిర్వహించాలని భాజపా 1వ పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన అగస్త్యేశ్వ రాలయంలో ఈఓ రమణ, అర్చకులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి విమాన గోపుర కలశం ఒరిగిపోయిందని, దేవత మూర్తి విగ్రహాలన్ని చాల వరకు జీర్ణ వ్యవస్థకు వచ్చివున్నాయని, కావున గర్భాలయ విమాన గోపుర కలుశం, దేవతామూర్తి విగ్రహాలు అన్నియు సరిచేసి కుంభాబిషేకాలు నిర్వహించి, ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు. ఈ విషయం తమ దృష్టికి గతంలో కూడా వచ్చిందని, ఈ విషయాన్ని ప్రస్తుత ఆలయ చైర్మెన్ ను తాము మరియు భక్తులు కూడా కలిసి ఆయన దృష్టికి తీసుకెల్లామని వివరించారు. చైర్మెన్ స్పందించి వెంటనే ఈ విషయాన్ని తప్పకుండా కార్యచరనలోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాబు, బీజేపీ నాయకులు చెన్నామోహన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేకం

బద్వేల్ అర్బన్ మార్చి 31 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామున వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ప్రత్యేక ఉబయదాతలుగా పబ్బతి సత్యనారాయణ శ్రీమతి శ్రీదేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోకల సుబ్బారెడ్డి వారి సతీమణి సుజాత పోకల నాగేశ్వర్ రెడ్డి మరియు పలువురు పాల్గొన్నారు.

## కుల సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వినతి

కడప కార్పొరేషన్ మార్చి 31 ప్రభాతవార్త:



పిరామలై కలర్ డిఎన్ టి కి కుల సర్టిఫికెట్లు మంజూరు చేయాలని రాష్ట్ర బీసీ మంత్రి సవితమ్మను ఆ సంఘం రాష్ట్ర సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు సి. ఈశ్వర్ తేవర్, ఉపాధ్యక్షుడు సౌందర్ రాజ్, ట్రెజరర్ తంగపాండి దేవర్, కడప జిల్లా అధ్యక్షులు చెల్లతంగం దేవర, జిల్లా కార్యదర్శి రవీంద్రన్ దేవర్, ట్రెజరర్ పాండియన్ దేవర్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చే 70 ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు పిరామలై కలర్ డిఎన్ టి కులాల వారికి కుల సర్టిఫికెట్లు ఇంతవరకు లేవన్నారు. ఏపీ రాష్ట్రంలో మా కులం వారికి మూడు తరాలు గడిచినప్పటికి ఇంతవరకు సర్టిఫికెట్లు రాలేదని బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వం గుర్తించి తమ కులాన్ని గెజిట్లో చేర్చి రాష్ట్రవ్యాప్తంగా మా కులం చెందిన వారికి సర్టిఫికెట్లు ఇప్పించాలని మంత్రినీ కోరినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి మాకు జీవో ఇప్పించి మా కులాల భావితరం పిల్లల చదువులకు ఉపయోగం పడేలా చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ విషయమై దశాబ్ద కాలంగా చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు అన్ని జిల్లాల మంత్రులు కలెక్టర్లను కలిసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఇందుకు మంత్రి సబితమ్మ సానుకూలంగా స్పందిస్తూ మీకు తప్పకుండా కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.

## రైతు సేవా కేంద్రాలను వినియోగించుకోవాలి : ఎంపీ

దువ్వూరు, మార్చి 31, ప్రభాతవార్త:



రైతులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో నిర్మించిన రైతు సేవా కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చల్లబసాయి పల్లె గ్రామంలో రైతు సేవా కేంద్రంను అలాగే హెల్త్ క్లినిక్ ను, వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ సేవలు త్వరగా అందాలనే ఉద్దేశంతో వీటిని నియమించారన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ రైతు సేవా కేంద్రాల ద్వారా లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ ముత్యాల రామగోవింద రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి, మాజీ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, సర్పంచ్ చంద్రకళ, మాజీ సర్పంచ్ హరినాథ్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏఈ సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైమ్ మార్చ్ 31 ప్రభాతవార్త.

మహిళను వేధింపులకు గురిచేసి సంఘ బహిష్కరణ చేయడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి మదనపల్లె పట్టణంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మండలంలోని కొత్తపల్లి శాంతిపురంకు చెందిన ఎం లీనా (30) సిఎస్ఐ ఎస్టీ పాల్ చర్చి కి సభ్యురాలుగా, స్త్రీల మైత్రిలో మెంబర్‌గా ఉంది. సంఘం డబ్బులను అనవసరంగా ఖర్చు చేస్తునరని లీనా నిలదీయడంతో తనను వేధింపులకు గురి చేశారని బాధితురాలు వాపోయింది. డబ్బులు ఇచ్చేందుకు ఆమె నిరాకరించడంతో నీవు సంఘానికి రాకూడదని పాస్టర్ చర్చ్ లో సంఘ బహిష్కరణ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో వారం రోజులుగా ఆమె చర్చ్ కు వెళ్లడం లేదు. ఈ క్రమంలో సదరు సభ్యులు తిరిగి లీన ఇంటికి వెళ్లి పరుష పదజాలంతో దూషించి దాడికి యత్నించడంతో తీవ్ర మనస్థాపానికి గురై నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.

## అందుబాటులో యూరియా

దువ్వూరు, మార్చి 31, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు అందుబాటులో యూరియా ఉన్నదని సంఘం అధ్యక్షులు పోలు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మొట్టమొదటి సారిగా దువ్వూరు సహకార సంఘం ఎరువుల వ్యాపారాన్ని ప్రారంభిస్తుందని అందులో భాగంగా బుధవారం నుండి యూరియా రైతులకు అందజేస్తామన్నారు. ప్రస్తుతం 20 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం విక్రయిస్తామని, రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నేడు మహాపడిపూజ

వాల్మీకిపురం, మార్చి 31 ప్రభాతవార్త :

స్థానిక కోనేటివీధిలోని వెలసిన శ్రీ అయ్యప్పస్వామివారి ఆలయంలో నేడు బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరానక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ గురుస్వామి టమోటా రామచంద్రస్వామి మంగళవారం తెలిపారు. నేడు బుదవారం ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి అయ్యప్పస్వామివారికి మహా, పంచామృతాభిషేకం, భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. తదుపరి సాయంత్రం ఏడు గంటలకు మహాపడి పూజ భజనలు, విశేష పూజలు నిర్వస్తామని, భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు.

## మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

దువ్వూరు, మార్చి 31, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలోను అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మొక్కజొన్న, అరటి రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం వీరిని వెంటనే ఆదుకోవాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. చల్లబసాయి పల్లె గ్రామంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు తమ గోడును ఎంపీ కి విన్నవించారు. ఆయన వెంటనే ఆ మొక్కజొన్న పంటను, మొక్కజొన్న విత్తనాలను పరిశీలించారు. అనంతరం గిట్టుబాటు ధరపై జిల్లా కలెక్టర్ తో ఫోన్ ద్వారా చర్చించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం మొక్కజొన్నకు కేంద్ర ప్రభుత్వం 2400 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించగా వ్యాపారస్తులు కేవలం 1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఈ కొనుగోలు మాకు ఏమాత్రం గిట్టుబాటు కాదని రైతులు తెలిపారు. అలాగే టన్ను అరటి 18 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం 4వేలకు కూడా అడగడం లేదని ఈ రెండు పంటలపై తమకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ఈ రెండు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అధికారులను కలిసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మగారిపల్లెలో నీటి సమస్యను పరిష్కరించండి

వేంపల్లె మార్చి 31 (ప్రభాత వార్త)



మండలంలోని అమ్మగారిపల్లెలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు వారు మంగళవారం వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కలిసి అమ్మగారిపల్లె గ్రామంలో ప్రస్తుతం నెలకొన్న నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వెంటనే నీటిని విడుదల చేయాలని విన్నవించారు. తమ గ్రామానికి సాగు, తాగు నీటి అవసరాల దృష్ట్యా తక్షణమే నీటిని విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా రఘునాథరెడ్డి ని కోరారు. గ్రామస్థుల విన్నపంపై అజ్జుగుట్టు రఘునాథరెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఆయన, రేపటి నుంచే నీటిని విడుదలకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. తమ సమస్యను విన్న వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు గాను గ్రామ ప్రజలు రఘునాథరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మగారిపల్లె గ్రామస్తులు లాయర్ ఈశ్వర్ రెడ్డి, గౌరి శంకర్ రెడ్డి, శివ, చంద్ర ఓబుల్ రెడ్డి మరియు గ్రామానికి చెందిన ఇతర పెద్దలు, ప్రజలు ఉన్నారు.

## ఇంటి పన్ను రశీదులను ఇవ్వాలి

వేంపల్లె మార్చి 31 (ప్రభాత వార్త)



ఇడుపులపాయ పంచాయతీలోని ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, మారుతి నగర్, మల్లేలమ్మ పల్లి గ్రామాల ప్రజలకు ఇంటి పన్ను రశీదులను అందజేయాలని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన గ్రామస్తులతో కలిసి మండల ఎంపీడీవో కుళాయమ్మకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, ఇడుపులపాయ పంచాయతీ సెక్రటరీ సుధారాణి ని ఇంటి పన్నుల విషయమై అడుగుగా మార్చి 31 న చివరి రోజు కాబట్టి ఆన్‌లైన్లో పన్నులు కట్టాలని ఆ విషయం వారి సెల్‌ఫోన్ లకు మెసేజ్ వస్తుందని, ఆ మెసేజ్ చూసుకుని ఆన్లైన్లో కట్టాలని తెలిపిందని చలపతి అన్నారు. రైతులు, కూలీలు, చదువు రాని వారు గ్రామాల్లో ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా చివరి రోజున మాత్రమే చెప్పడం సరైంది కాదని చలపతి అన్నారు. ఈ సమస్యలను ఎంపీడీవోకు వినతిపత్రం ద్వారా వివరించినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా, ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ గడువు ఇంకా ఉందని , మండలంలోని చిన్న చిన్న పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళ్లు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్‌లో ఉన్న పన్నుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. వేంపల్లె పట్టణంలో సుమారు రూ.2 కోట్ల మేర ఇంటి పన్నులు బకాయిలు ఉన్నాయని, వాటి వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎంపీడీవో పేర్కొన్నారు.

## గరుడ వాహనంపై సుందర రూపుడైన శ్రీరామచంద్రుడు

ఒంటిమిట్ట మార్చి.31. (ప్రభాతవార్త)



తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు మంగళవారం రాత్రి సతీ సోదర సమేతంగా శ్రీ కోదండరామస్వామి సుందరవదనంగా ప్రత్యేకమైన అలంకారంలో గడవాహనంపై ఆశీనులై గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ వరులను నానా వస్త్రాలంకరణ సహితంగా ప్రత్యేక అలంకారంలో తీర్చిదిద్ది పల్లకి పై ఆశీనులను గావించి ఒంటిమిట్ట పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ మాడు వీధుల గుండా కళ్యాణ రాముని గరుడోత్సవం నభూతో నభవిష్యత్తుగా సాగింది. వేదమంత్రాల మంగళ వాయిద్యాల ,కేరళ వాయిద్య నృత్య ప్రదర్శనల మహిళల, చిన్నారుల కోలాటాల, చెక్కభజనల, రామ కీర్తనల నడుమ నానా వస్త్రాలంకరణ రూప దారుడై సతీ సోదర సమేతంగా జగదభిరాముడు ఉత్సవంలో సంచరిస్తుండగా పురవీధులు రకరకాల విద్యుత్ దీపాలంకరణలతో కళకళలాడుతుండగా ప్రజలు అత్యంత భక్తితో యధాశక్తిగా తమ మొక్కులు తీర్చుకున్నారు. అడుగడుగునా భక్తులు నీరాజనాలు పట్టడం జరిగింది. నీల నీల మేఘ శ్యాముని గ్రామోత్సవంలో కోలాటాలు చెక్కభజనలు కేరళ వాయిద్యాలు నృత్య ప్రదర్శనలు తారా స్థాయికి చేరాయి. భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఆలయ సూపర్డెంట్ హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు ఉన్నారు.

## బద్వేల్‌లో అత్యధికంగా పన్నుల వసూళ్లు

బద్వేలు అర్బన్, మార్చి 31, ప్రభాతవార్త

బద్వేల్ పురపాలక సంఘంలో ఆస్తి పన్ను వసూళ్ళ రికార్డు స్థాయికి చేరాయి. ఒకే రోజు రూ.46.50 లక్షలు వసూలైనట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఇప్పటికీ ఫీల్డ్ సిబ్బంది వసూళ్ల కొనసాగుతుండడంతో మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.8.30 కోట్లకు పైగా పన్నులు వసూలైనట్లు వెల్లడించారు. పన్నులు చెల్లించిన పట్టణ ప్రజలకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అశ్వవాహనంపై దర్శనమిచ్చిన శ్రీరాముడు

కన్నుల పండువగా పార్వేట ఉత్సవం

వాల్మీకిపురం, మార్చి 31 ప్రభాతవార్త:

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక శ్రీ పట్టాభిరాముడి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అశ్వవాహనంపై శ్రీరాముడు అధిరోహించి వాల్మీకిక్షేత్రంలోని తిరుమాడవీధుల్లో ఊరేగారు. అంతకు మునుపు ఉదయం తిరుచ్చిని అధిరోహించిన శ్రీ సీతాసమేత శ్రీరాముడు వాల్మీకిక్షేత్రంలోని తిరుమాడ వీదుల్లో విహరించారు. ఉదయం 10 గంటలకు నిత్యసేవలు అనంతరం ఆస్థాన మండపంలో స్వామివారికి పుష్ప, ఫల, సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజన సేవను కనుల పండువగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు విల్లంభు చేతపట్టి విశేషాలంకృతుడైన శ్రీరాముడు అశ్వవాహనాన్ని అధిరోహించి మాడవీధుల్లో ఊరేగిన అనంతరం పార్వేట మండపం వద్దకు చేరుకున్నారు. హాజరైన భక్తజనం నడుమ వేదపండితులు పార్వేట మండపం వద్ద శ్రీరాముడు అశ్వంపై స్వారీ చేస్తూ జింకను వేటాడే దృశ్యాలను భక్తుల ముందు సాక్షాత్కరించడంతో భక్తులు సంతోషంగా తిలకించారు విశేష పూజల అనంతరం రాత్రి 9.30 గంటలకు స్వామివారు ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తితిదే లోకల్ టెంపుల్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఆలయాధికారి క్రిష్ణమూర్తి, వేదపండితులు కృష్ణస్వామి, బాషికాచార్యులు, ఆలయ సలహా దారుడు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, తితిదే అధికారులు, తితిదే వేద పండితులు, భక్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోహిని అలంకారంలో శ్రీరామచంద్రుడు

**ఒంటిమిట్ట మార్చి. 31. ప్రభాతవార్త**

రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా బాసిల్లుతున్న ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజు మంగళవారం ఉదయం శ్రీ కోదండరామస్వామి మోహిని అలంకారంలో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి పరిరక్షణలో అర్చకులు శ్రీ కోదండ రామస్వామి ఉత్సవ విగ్రహాన్ని మోహిని అలంకారంలో విశేషంగా అలంకరించి పల్లకి పై ఆశీనులను గావించారు. అనంతరం ఒంటిమిట్ట పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ మాడు వీధుల గుండా శ్రీవారి ఉత్సవం అద్భుతంగా కొనసాగింది. వేద మంత్రాల మంగళ వాయిద్యాల ,కేరళ వాయిద్య నృత్య ప్రదర్శనల మహిళల, చిన్నారుల కోలాటాల, చెక్కభజనల, రామ కీర్తనల నడుమ మోహిని అలంకార రూప దారుడై జగదభిరాముడు ఉత్సవంలో సంచరిస్తుండగా పుర ప్రజలు అత్యంత భక్తితో యధాశక్తిగా తమ మొక్కులు తీర్చుకున్నారు. అడుగడుగునా భక్తులు నీరాజనాలు పట్టడం జరిగింది. మోహిని అలంకార వృత్తాంతం గురించి భాగవతంలో అద్భుతంగా వర్ణించబడింది. దేవతలు రాక్షసులు అమృతం కోసం క్షీర సాగర మదనం చేయడం జరుగుతుంది. మదనంలో అమృతం లభించగా పంపకం విషయంలో దేవతలకు రాక్షసులకు కలహాలు విభేదాలు



ఏర్పడతాయి. శ్రీమహావిష్ణువు మోహిని అవతారంలో రాక్షసులను మైమరపించి మాయ చేసి అమృతం ఇవ్వకుండా దేవతలకు మాత్రమే అమృతాన్ని పంచడం జరుగుతుంది. ఈ అవతారంలో తన భక్తులు కాని వారు మాయకు గురవుతారని తనను సేవించిన వారు మాయను అధిగమింపబడతారని సందేశం. మోహిని రూపం ద్వారా శ్రీరామచంద్రుడు భక్తులకు ఈ సారాంశాన్ని తెలియజేస్తున్నాడు. గ్రామోత్సవం అనంతరం ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో ప్రశాంతి, ఆలయ సూపరిడెంట్ హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి

**స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం... కళ్యాణానికి సర్వం సిద్ధం.. భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అన్నప్రసాదం**

**రాజంపేట, మార్చి 31 ప్రభాతవార్త**

ఆంధ్ర అయోధ్య ఒంటిమిట్టలో నేడు జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి సర్వం సిద్ధమైంది. ఏకశిలా నగరి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. కలియుగ వైకుంఠమా అన్నట్లు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలో ఒంటిమిట్ట దగధగా మెరిసిపోతోంది. బ్రహ్మోత్సవ శోభ ఉట్టిపడుతోంది. దేశంలోనే సీతారాముల కళ్యాణం పౌర్ణమి రాత్రి జరిగే ఏకైక పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట. అందుకే ఇక్కడ పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం సీతారాముల కళ్యాణ క్రతువును నిర్వహించేందుకు తిరుమల తిరుపతి అంగరంగ వైభవంగా తీర్చిదిద్దింది. సీతారాముల కల్యాణ వేదికను దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన పలు రకాల పుష్పాలతో, వివిధ రకాల పండ్లతో చూడముచ్చటగా సిద్ధం చేస్తున్నారు. సీతారాముల కల్యాణానికి నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం తిరుమల తిరుపతి దేవస్థానం పక్కా ఏర్పాటతో సిద్ధమైంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ ఎత్తున టీటీడీ, జిల్లా యంత్రాంగం సమిష్టిగా సమన్వయంతో ఏర్పాటు చేస్తోంది. టిటిడి ఈవో ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు టీటీడీ ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని





వీక్షించేలా ఏర్పాట్లు. ప్రతి గ్యాలరీలో భక్తులకు సకాలంలో సేవలు అందెలా పారా మెడికల్ సిబ్బంది, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 28 కియోస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందజేస్తారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఏర్పాటు. శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా చలువ పందిళ్ళు, నీటి పిచుకారి యంత్రాలు ఏర్పాటు. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళెందుకు జర్మన్ షెడ్డు ఏర్పాటు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ఈడీ స్క్రీన్ లు సిద్ధం చేశారు. టిటిడి విజిలెన్స్ విభాగం, అబ్జర్వేషన్ టీం, ఫైర్ సిబ్బంది 510 మంది, టిటిడి స్కౌట్స్ 200 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం 3,000 మంది సేవలు అందించేందుకు అందుబాటులో ఉన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ. కల్యాణాన్ని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి పులిహోర, రవ్వ కేసరి, మైసూర్ పాక్, బిస్కెట్ ప్యాకెట్, కారాసు, అరటిపండు, టిష్యూ పేపర్, ఉడెన్ స్పూన్, 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫరా, 2 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, లక్ష టెట్రా ప్యాకెట్లు సిద్ధం చేశారు. కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేశారు.



ఏర్పాట్లపై డిఐజి పోయా ప్రవీణ్ తో చర్చిస్తున్న కలెక్టర్ శ్రీధర్, జేఈఒ జెఈఓ వీరబ్రహ్మం, ఎస్పీ



కళ్యాణానికి ఒంటిమిట్ట ముస్తాబు



సీతారాముల కళ్యాణ వేదిక ఏరియల్ వ్యూ

## వైద్యం అందించడంలో నిర్లక్ష్యం తగదు

**ప్రొద్దుటూరు రూరల్, మార్చి 31 ప్రభాతవార్త**



నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం తగదని ఆసుపత్రి అభివృద్ధి పనుల వేగవంతం చేయడంలో కాంట్రాక్టర్ చేస్తున్న జాప్యంపై ఎమ్మెల్యే నంద్యాల వరద రాజురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని కంటి వైద్య విభాగంలో జరుగుతున్న ఆధునీకరణ పనులు మధ్యలోనే నిలిచి పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పనులు సాగుతున్న తీరు చూస్తే మరో మూడునెలలు సమయం పడుతుందని ఇప్పటికే కంటి వైద్య విభాగంలో శస్త్రచికిత్సలు నిలిచిపోయి పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించనని మండిపడ్డారు. ఏపీఎం ఎస్ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీరు లక్ష్మిపతిరెడ్డికి ఫోన్ చేసి అభివృద్ధి పనుల వేగవంతంలో కాంట్రాక్టు తీరు సరిగా లేదని కాంట్రాక్టును రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పనుల తీరును గమనించి వారం రోజుల కిందట వచ్చి పరిశీంచినప్పుడు పనులను వేగవంతం చేసి ఏప్రిల్ 1 లేదా 2వ తేదీనాటికి పూర్తిచేస్తామని చెప్పారని పరిస్థితి చూస్తే భిన్నంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఎన్ని సార్లు చెప్పినా కాంట్రాక్టరు తన పనితీరును మార్చుకోరా అని ప్రశ్నించారు. కంటి వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తు ఉండాలా అని నిలదీశారు. ఏపీఎంఎస్ఐడీసీ సూపరింటెండెంట్ ఇంజనీరు లక్ష్మీపతిరెడ్డికి పోన్ చేసి ఇక్కడి పరిస్థితిని విరిస్తూ కాంట్రాక్టరు పనితీరు సరిగా లేదని పలుమార్లు చెప్పినా మార్పురాలేదని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తాను ఫిర్యాదును పంపుతున్నారని కాంట్రాక్టును రద్దు చేస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఇక్కడి సమస్యను పరిస్కరించి ప్రజలకు సేవలను పునరుద్ధరణ చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆనందబాబు, డాక్టర్ రూపానంద్, డాక్టర్ గోపాల్, వర్క్ఇన్స్పెక్టర్. ఆసుత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహచరుల మధ్య హృదయపూర్వక వీడ్కోలు



**పులివెందుల, మార్చి 31, ప్రభాత వార్త :**

నియోజక వర్గ పరిధిలోని లింగాల మండలంలో దాదాపు 14 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించిన సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ వై. రామ గంగారెడ్డి యాదవ్ పదోన్నతి పొంది సింహాద్రిపురం మండలం తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయం లో ఆయనకు సహచర ఉద్యోగులు హృదయపూ ర్వకంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి. రామచంద్రుడు, డిప్యూటీ తాసిల్దార్ పి. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ బి. రామచంద్రుడు మాట్లాడుతూ, "లింగాల మండలం ఒక మంచి ఉద్యోగిని కోల్పోయింది. ఒకే మండలంలో 14 సంవత్సరాలు నిరంతరాయంగా సేవ చేయడం అరుదైన విషయం. ప్రజలతో, నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు" అని ప్రశంసించారు. లింగాల మండలం ప్రజలు గంగారెడ్డి యాదవ్ సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



85 వేల మంది భక్తులకు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్న తిరుమల లడ్డు ,ముత్యాల తలంబ్రాల బ్యాగులు

## పార్లమెంట్ ఎస్టిమేట్స్ కమిటీలో అవినాష్ ఏకగ్రీవ ఎన్నిక

**పులివెందుల,మార్చి 31, ప్రభాత వార్త :**



పార్లమెంట్ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులకు జరిగిన ఎన్నికల్లో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పార్లమెంట్ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 30 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీకి సంబంధించిన బులిటెన్ను లోక్సభ సచివాలయం విడుదల చేసింది. ఈ నియామకంతో అవినాష్ రెడ్డి 2027 ఏప్రిల్ వరకు కమిటీ సభ్యుడిగా కొనసాగనున్నారు. పార్లమెంట్ అనుమతితో ప్రభుత్వం ఖర్చు చేసే బడ్జెట్ నిధులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించ బడుతున్నాయా లేదా అన్న విషయాలను ఎస్టిమేట్స్ కమిటీ సమీక్షిస్తుంది. ప్రభుత్వ వ్యయంపై పారదర్శకత మరియు సమర్థతను నిర్ధారించడంలో ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నేపథ్యంలో అవినాష్ రెడ్డి కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించు కుంది. ఆయన ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించి ప్రజా నిధుల వినియోగంపై మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ కల్పిస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.





# పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి సర్వం సిద్ధం

**మదనపల్లెక్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త.**

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో, జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) సుబ్రహ్మణ్యం వెల్లడించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూల్యాంకన ఏప్రిల్ 6 నుంచి 16వ తేదీ వరకు పదవ తరగతి మూల్యాంకన పనులు నిరంతరాయంగా జరుగుతాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. మూల్యాంకన పనుల కోసం మొత్తం 759 మంది సిబ్బందిని విధుల్లో నియమించినట్లు డీఈఓ తెలిపారు. ఇందులో చీఫ్ ఎగ్జామినర్లు 81 మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 447 మంది, స్పెషల్ అసిస్టెంట్లు 231 మంది హాజరుకానున్నారన్నారు. మూల్యాంకన తర్వాత లిప్ యాప్లో మార్కులు ఎంటర్ చేయడం కోసం 25 ట్యాబులను సిద్ధం చేశామన్నారు. ఈ ఏడాది మూల్యాంకన కేంద్రాన్ని రాయచోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు రోజుకు 40 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుందన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు, సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు, తాగునీరు, ఇతర సౌకర్యాలను సిద్ధం చేశామని తెలిపారు. నియమించబడిన సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరై, కేటాయించిన సమయానికి మూల్యాంకన ప్రక్రియను విజయవంతం చేయాలని డీఈఓ కోరారు.



## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**బద్వేల్ అర్బన్ మార్చి 31 ప్రభాతవార్త :**



పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద శ్రీ మహాలక్ష్మి గోదా దేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం తరపున ఏడవ సంవత్సరం మంచినీటి చలివేంద్రాన్ని ఆర్డిఓ చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు, చలివేంద్రానికి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డీవో చంద్రమోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి చలివేంద్రం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్డీవో చంద్ర మోహన్రాజు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వేసవినీ దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ విద్యుత్ శాఖ ఏఈ మేరీ షర్మిల రాణి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య ప్రముఖులు ఎస్.వి సుబ్బారావు, పెద్దశెట్టి రిషికేశ గుప్తా, పబ్బతి సత్యనారాయణ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం,ఆవులేటి శేఖర్ రాయల్, రాజు, వల్లం కొండు రాఘవేంద్ర, సుబ్బు మడపూర్ హరి,సాయి, బంటు, మున్సిపల్ కార్మికుల మేస్త్రి కాలువ నాగేంద్రబాబు, డీపీఎఫ్ నాయకులు చిన్నయ్య మరియు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం

**మైదుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:**



మైదుకూరు పట్టణం కడప రోడ్డు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఏజీఎం నాగిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఏజీఎం మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో ప్రారంభించిన మొదటి సంవత్సరంలో నే మా విద్యార్థులు ఐ యన్ టి యస్ డి ఫైనల్ ఫలితాలలో మంచి ఫలితాలను సాధించడం హర్షణీయమన్నారు. విద్యార్థుల సామర్థ్యాలు ఇలాంటి పోటీ పరీక్ష ద్వారా పెంపొందింప చేసుకోవచ్చున్నారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ ఫలితాలలో ఫస్ట్ ప్రైజ్1 సెకండ్ ప్రైజ్1 థర్డ్ ప్రైస్2 ఫోర్త్ ప్రైస్2 ఫిఫ్త్ ప్రైస్ 3 స్పెషల్ ప్రైస్2 కన్సోలేషన్ ప్రైస్50 గోల్డ్ మెడల్స్ 71 వచ్చాయన్నారు. మొత్తం 142 మంది ఈ పాఠశాల నుంచి ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు వారి పిల్లల మంచి ప్రైజెస్ తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి కుసుమ, అక్కడ మిక్ డీన్ రంతయ్య, పటాక్, రాజేష్, ఫన్నీ, శిరీష, శశిరేఖ, ఆరతి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ

**పులివెందుల మార్చి 31 ప్రభాత వార్త :**

పులివెందుల పట్టణ పరిధిలోని రమణప్ప సత్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటీఎఫ్/ఎఫ్ఈఓ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రిని సోమవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, సీఐ శ్రీరామ్, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ యువ నాయకుడు వైయస్ అభినవ్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసి, క్రీడలు విద్యార్థుల శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడా సామాగ్రితో విద్యార్థులు







## కన్నుల పండుగగా జ్యోతి ఉత్సవం

**వాల్మీకిపురం మార్చి 31 ప్రభాతవార్త:**



మండలంలోని శివపురంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న జ్యోతిఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మంగళవారం విశేషాలంకరణలో ముస్తాబైన అమ్మవారికి పుష్పపల్లకిలో అధిరోహింప జేసి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి దీలుబోణాలు సమర్పించి, జ్యోతి ఉత్సవం నిర్వహించారు సాయంత్రం 4 గంటలకు ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశము నిర్వహించారు. దీంతో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె వైసీపీ ఇన్చార్జి నిసార్ అహమద్, తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులు, ఆలయ అభివృద్ధి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


















